www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 2 నవంబర్ 2023

5

69 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

అంగర గ్రామంలో బుధవారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరంలో చి 69 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. అంగర పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ పి ఎన్ఎస్‌డి.రత్నకుమారి ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్నకుమారి గ్రామంలోని పలు వ్యాధులకు సంబంధించి రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు చేసి మందులను అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, ఎంపిహెచ్ఇఒ జె. మల్లికార్జునుడు, హెచ్‌వి టి.మేరీమణి, ఎఎన్ఎంలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతుల కష్టాల సాగు

- ఇప్పటికే పెరిగిన విత్తన, ఎరువుల ఖర్చులు
- పంట రుణాలు ఇవ్వని బ్యాంకులు
- సర్కారు సాయం కరువే

పొట్ట దశలో ఉన్న వరిసాగు

ప్రజాశక్తి-రాజోలు

వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జిల్లాలో కౌలు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, రవాణా ఖర్చులు పెరిగాయి. ఈ తరుణంలో భూ యజమానులు కౌలు ధర పెంచుతుండడం వారి పాలిట అశనిపాతంతా మారింది. దీంతో పం టల సాగు భారం అధికమైందని కౌలు రైతులు ఆవేదన చెందుతున్నారు. అష్టక ష్టాలు పడి పంటలు సాగు చేసిన రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. సొంతంగా సాగు భూములు లేకపోవడంతో గత్యంతరం లేక కుటుంబ పోషణకోసం సాగు చేయాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. ఏటా మాదిరిగానే ఈ ఏడాది జిల్లాలో కౌలు ఒప్పందాల ప్రక్రియ సాగుతుంది. కౌలు ఒప్పందాలను చేసుకునేందుకు భూ యజమానులతో ఒప్పందం చేసుకుం టున్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1.74 లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. సుమారు 1.3 లక్షల వరకు కౌలురైతులు పంటలు పండిస్తున్నారు.వీరిలో ప్రస్తుతం ఎకరాకు ఖరీఫ్‌లో రూ.45 వేలు, రబీలో రూ.48 వేలకుపైగా పెట్టుబడి వ్యయం అవుతోంది. కౌలు రైతులకు బ్యాంకు రుణాలు దక్కక.. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీలకు అప్పుచేసో, బంగారు నగలు తాకట్టుపెట్టో పంటలకు పెట్టుబడి సమకూర్చుకునే పరిస్థితి కనిపిస్తోంది.

సిసిఆర్‌సి కార్డులున్నా..

జిల్లాలో ప్రస్తుత సాగు కాలంలో 63,417 పంట సాగుహక్కు పత్రాలు(సిసిఆర్‌సి) ఇచ్చారు. అంటే జిల్లాలో 40శాతం కౌలు రైతులు మాత్రమే సిసిఆర్‌సి కార్డులు పొందారు. గ్రామసభలు పెట్టడం, సిసిఆర్‌సి కార్డులు ఇచ్చేందుకే వ్యవసాయశాఖ పరిమితమవుతోంది. కార్డు జారీ చేసిన ప్రతి రైతుకు పంట రుణం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించినా.. క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. కౌలుకు తీసుకున్న పొలానికి సంబంధించి సదరు భూయజమాని ఆ సర్వే నంబరుతో అప్పటికే రుణం తీసుకుని ఉంటున్నారు. ఆ సర్వే నంబర్లను బ్యాంకర్లు నమోదు చేస్తున్నారు. మళ్లీ వాటిపైనే కౌలురైతులకు రుణం ఇచ్చే అవకాశం లేకపోవడంతో రిక్తహస్తమే మిగులుతోంది.

జెఎల్‌జీలకూ అంతే..!

కౌలు రైతులకు పంట రుణాలిప్పించాలనే లక్ష్యంతో వ్యవసాయశాఖ ప్రతి అయిదుగురు కౌలు రైతులతో జాయింట్ లయబిలిటీ గ్రూప్(జేఎల్‌జీ) ఏర్పాటు చేయడానికి సంకల్పించింది. అది కూడా జిల్లాలో ఆశించిన స్థాయిలో జరగడం లేదు. గ్రూపు ఏర్పాటు చేసిన సభ్యుల్లో ఒక్కొక్కరు మూడు నుంచి అయిదెకరాలు కౌలుకు చేస్తుంటే.. వారికి గరిష్ఠంగా రూ.2 లక్షలు మాత్రమే ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. అంటే ఒక్కో రైతుకు రూ.40 వేలకు మించి రుణం అందడం లేదు. ఎవరైనా పంట నష్టపోయి సకాలంలో రుణం చెల్లించకపోతే మిగిలిన రైతులను అడుగుతారనే భయంతో చాలామంది రైతులు జేఎల్‌జీల ఏర్పాటుకు ఆసక్తి చూపడం లేదు. మరోవైపు సిసిఆర్‌సి కార్డులు పొందిన కౌలురైతులకు బ్యాంకులు ఇచ్చే రుణం విషయంలోనూ పరిమితి విధిస్తున్నాయి. రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం.. ఈ ఏడాది ఖరీఫ్‌లో ఎకరాకు రూ.42 వేలు, రబీలో రూ.46 వేల మేర రుణాలు ఇవ్వాల్సిఉంది. జిల్లాలో 23,897 మంది సిసిఆర్‌సి కార్డులు పొందిన కౌలు రైతులకు రూ.74.67 కోట్లు రుణాలుగా అందించగా.. రూ.35.31 కోట్లు జేఎల్‌జీలకు అందించారు.

రుణాలు దక్కడం లేదు

కౌలు రైతులు పంట రుణాలు పొందడం కష్టంగా మారింది.2 ఎకరాలు కౌలు వ్యవసాయం చేస్తున్నా. బ్యాంకుల్లో రుణం దక్కక ప్రైవేటుగా అప్పులు చేస్తున్నాం. ఏటా సిసిఆర్‌సి కార్డు పునరుద్ధరించుకుంటున్నా ఎప్పుడూ బ్యాంకులో రుణం దక్కలేదు. రైతుభరోసా కేంద్రాల ద్వారానే పండించిన పంట అమ్ముతాం. అక్కడ వచ్చే సొమ్ము అప్పులో జమ చేసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేస్తే రైతులకు ప్రయోజనం ఉంటుంది.

-బుంగ సత్యనారాయణ, కౌలు రైతు, బి.సావరం, రాజోలు మండలం

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలి

వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలి. జెఎల్‌జి, రైతు మిత్ర గ్రూపులకు కూడా రుణాలు ఇవ్వకుండా అనేక ఆంక్షలు పెడుతున్నారన్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టడం వలన కౌలు రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, బ్యాంకులు షరతులు వీడి కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి.

-పీతల రామచంద్ర రావు,కౌలు రైతు సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు

మత్స్యకార సొసైటీలో దళితులను చేర్చుకోవాలి

కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి

జెడితో చర్చిస్తున్న ఆండ్రా మాల్యాద్రి, నాయకులు

ప్రజాశక్తి -ముమ్మిడివరం

వేటపై ఆధారపడిన దళితులను మత్స్యకార సొసైటీలో చేర్చాలని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి కోరారు. ఈ విషయంపై ముమ్మిడివరం ఎయిమ్స్ కాలేజీ వద్ద ఉన్న మత్స్యకార జిల్లా కార్యాలయంలో జెడి షేక్ లాల్ మహ్మద్‌తో బుధవారం చర్చలు జరిపారు. ఆండ్రా మాల్యాద్రి మాట్లాడుతూ బైలా ప్రకారం మత్స్యకార సొసైటీలో దళితులను చేర్చుకోవడం లేదన్న విషయాన్ని అధికారులకు దృష్టికి తీసుకొచ్చినప్పటికీ ఎందుకు పట్టించుకోవడంలేదని జెడిని నిలదీశారు. జిఒ నెంబర్ 221 ఉన్నప్పటికి అమలు జరిగేటట్లు చూడడంలో అధికారులు వైఫల్యం కనబడుతోందన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ దళితులు అణిచివేతకు గురవుతున్నారని అన్నారు. వారికి ఉన్న హక్కులు కాపాడవలసిన వారే కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మత్సకార సొసైటీలో వేటపై ఆధారపడి జీవిస్తున్న దళిత కుటుంబాలందరినీ సొసైటీలో చేర్చాలని జెడితో చర్చించారు. జిల్లా మత్స్యకార జెడి స్పందిస్తూ మహిళలకు వేరేగా, పురుషులను వేరేగా మత్స్యకార సొసైటీలో చేర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వేటమీద ఆధారపడి ఎవరైతే ఉన్నారో వారి జాబితా ఇస్తే అమలు అయ్యేటట్టు చూస్తామనిఅని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు బడుగు భీమేశ్వరరావు, సామాజిక కార్యకర్త గుదే వెంకటేశ్వరరావు, కప్పల సత్యనారాయణ, ఆయితాబత్తుల ధనబాబు, దొంతుకూరు, కందికుప్ప, అడవిపేట, కప్పలవారి పేట, గ్రామాల నుంచి దళిత నాయకులు హాజరయ్యారు.

'ఎంపిఎస్' తెరుచుకోవడం పట్ల హర్షం

'ఎంపిఎస్' విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి-మండపేట

భాగస్వాముల మధ్య విభేదాలతో వారం రోజులుగా మూతపడిన ప్రైవేట్ స్కూల్ ఎంపిఎస్‌ను బుధవారం తెరవడంపై ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ కలెక్టర్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆర్‌డిఒ నేతత్వంలో కోర్టు వ్యవహారాలకు పార్టీలకు సంబంధం లేకుండా స్కూల్ ప్రారంభించేందుకు చర్యలు చేపట్టిన కలెక్టర్‌కు 1400 మంది విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ఆర్‌డిఒ ఎస్.సుధాసాగర్, మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు, ఎంఇఒ నాయుడు రామచంద్రరావు తదితర జిల్లా కమిటీ సభ్యులతో కలిసి వెళ్లి పాఠశాల తరగతులను పరిశీలి ంచారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా పాఠశాల తెరిపి ంచేందుకు ఏర్పాటు చేసామన్నారు. ఈ రోజు హాజరు కాని విద్యార్థులకు తెలియజేసి వారిని కూడా తరగ తులకు హాజరయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమాల్లో మారేడుబాక సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు పాల్గొన్నారు.

పాల్గొన్న స్కూల్ డైరెక్టర్, సిబ్బంది, విద్యార్థులు

నేతాజీ స్కూల్లో పేరెంట్స్‌డే

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని మడికి శ్రీనేతాజీ ఇంగ్లిష్ మీడియం ప్రీ స్కూల్ నందు పేరెంట్స్‌డేను స్కూల్ డైరెక్టర్ నక్క శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ ఉండ్రాజపు లక్ష్మి మౌనిక చిన్నా దంపతులకు విద్యార్థులు వందన సమర్పణ చేసి ఆశీర్వాదం పొందారు. వారు మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో తల్లిదండ్రులను పిల్లలు ఏవిధంగా గౌరవించాలో తెలియజేయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదప డతాయన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

వైసిపి నేతను పరామర్శించిన ఎంఎల్‌సి తోట

ప్రజాశక్తి-మండపేట

ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండపేట వైసిపి నాయకులు సాధనాల శివ భగవాన్ ను ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు బుధవారం పరామర్శించారు. ఈయన వెంట 25వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జ్ ముక్కా సుబ్రహ్మణ్యం, బిసి నేత యాండ్ర ప్రభాకరరావు, కాపు సంఘం నేత శిరంగు శ్రీనివాస్, వైసిపి నాయకులు తదితరులు ఉన్నారు.

కార్టూ'నిజం'



విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి -మామిడికుదురు

విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని లక్ష్యంతో సిఎం జగన్ 'జగనన్న గోరుముద్ద' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు అన్నారు. మామిడికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో మంజూరైన వంట పాత్రలను బుధవారం ఎంఎల్‌ఎ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, కటకంశెట్టి ఆదిత్య, సూరిశెట్టి బాబి, బోలిశెట్టి భగవాన్, ఎంఇఒ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద వంటపాత్రలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ వరప్రసాదరావు

తాపేశ్వరం రోడ్డులో బస్సులు నడపాలి

ప్రజాశక్తి-మండపేట

మండపేట - ద్వారపూడి రోడ్డుమీదుగా ఆర్‌టిసి బస్సులు నడపాలని ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అధికారులు ఆదేశించారు. తాపేశ్వరం గ్రామంలో 'బాబుతో నేను' కార్యక్రమంలో పర్యటిస్తున్న ఎంఎల్‌ఎ వేగుళ్ళ ఈ రోడ్డుపై వందలాది లారీలు తిరగడం చూసి రోడ్డు భవనాలు శాఖ అధికారులకు ఆయన ఫోన్ చేశారు.

ఈ రోడ్డులో ట్రాఫిక్ కు ఎప్పుడు అనుమతించారని అడుగగా ఉదయం నుంచి అని వారు చెప్పారు. అయితే బస్సులు ఎందుకు తిప్పడం లేదని రావులపాలెం, రామచంద్రపురం ఆర్‌టిసి అధికారులను అడగగా ట్రాఫిక్ కు వదినట్లు తమకు తెలియదని చెప్పారు. రేపటి నుంచి తాపేశ్వరం మీదగా యథావిధిగా బస్సులు నడపాలని ఎంఎల్‌ఎ అధికారులు ఆదేశించారు. ఈయన వెంట టిడిపి నాయకులు చుక్కాని సుబ్బరాజు, వాసంశెట్టి శ్రీనివాసు తదితరులు ఉన్నారు.

అధికారులతో ఫోన్లో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : ఎంఎల్‌ఎ పొన్నాడ

ప్రజాశక్తి-కాట్రేనికోన

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. బుధవారం కాట్రేనికోన మండలం బలుసుతిప్ప పంచాయతీ పరిధిలో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ హాజరై ప్రతి కుటుంబం లో ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు ఆయనకు స్వాగతం పలికరు. పలువురు గ్రామపెద్దలు మాట్లాడుతూ ఒఎన్‌జిసి నుంచి నష్టపరిహారం అందిస్తూ మత్స్యకారుల జీవితాలలో వెలుగులను నింపిన ఘనత ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాలేపు లక్ష్మీ ధర్మారావు, జెడ్‌పిటిసి సభ్యులు నేల కిషోర్ కుమార్, మండల అధ్యక్షులు నల్లా నరసింహ మూర్తి, సర్పంచ్ మల్లాడి, ఏడుకొండలు, ఆదినారాయణ, జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు, మండల అర్‌బికె ఛైర్మన్ నాతి సత్యనారాయణ, ఎస్‌సి సెల్ నాయకులు, మాజీ సర్పంచ్ ఇసుక పట్ల శ్రీను బాబు, తదితరులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ' జిల్లా మహాసభల జయప్రదానికి పిలుపు

ర్యాలీని ప్రారంభిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-మండపేట

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మండపేటలో చేపట్టిన బైక్ ర్యాలీని యుటిఎఫ్ జిల్లా నాయకులు కె.గోపాల కృష్ణారెడ్డి బుధవారం జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగనావాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.కృష్ణవేణి మాట్లాడుతూ ఈనెల 3, 4 తేదీల్లో జరిగే జిల్లా మొదటి మహాసభలను విజయవంతం చేయాలన్నారు. మూడో తేదీన మధ్యాహ్నం మండపేట స్థానిక బస్టాండ్ నుంచి కలువ పువ్వు సెంటర్ వరకు ప్రదర్శన అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డులో బహిరంగ సభ జరుగుతుందన్నారు. బహిరంగ సభకు ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మలు హాజరవుతారన్నారు. పెద్ద ఎత్తున అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే రోజు సాయంత్రం 6 గంటల నుండి ప్రతినిధుల సభ బాబు అండ్ బాబు కన్వెన్షన్ హాల్లో ప్రారంభమై నాలుగో తేదీ సాయంత్రంతో ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.దుర్గమ్మ, ఎం.బలరాం, డి.ఆదిలక్ష్మి, సిహెచ్.రాణి, రామలక్ష్మి, కె.నరేంద్ర, వి.నాగేంద్ర ప్రసాద్, బి.కొండసూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

9న ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో సైన్స్ దినోత్సవం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిఇఒ

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ దినోత్సవం నవంబర్ 9న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమల కుమారి పేర్కొన్నారు. విద్యార్థులతో సమాజ వికాసానికి దోహదపడేలా ప్రాజెక్ట్ లు రూపొందిండానికి కృషి చేయాలని డిఇఒ ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశా లలో జిల్లా స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ దినోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం డిఇఒ ఆవిష్కరించారు. ఆరో గ్యం, శ్రేయస్సు కోసం పర్యావరణ వ్యవస్థను అర్థం చేసు కోవడం 'అంశంపై స్కూల్ స్థాయిలో నిర్వహించిన ప్రాజెక్టులకు ఆన్లైన్ ద్వారా నమోదు చేసిన పాఠశాలలో మొదటి వంద స్థానాలు పొందిన పాఠశాలలకు జిల్లాస్థాయి లో బాలల సైన్స్ కాంగ్రెస్ దినోత్సవాన్ని కామనగరువులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తారనిజిల్లా సైన్స్ అధికారి జివిఎస్ సుబ్రహ్మణ్యం తెలియ జేశారు కార్యక్రమ ంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్లు బివివి.సుబ్ర హ్మణ్యం, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవికె.భీమారావు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ నంద్యాల మను విహార్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి పాల్గొన్నారు.

నేటి నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సావాలు ఈ నెల 2వతేదీ గురువారం నుంచి నిర్వహిస్తామని ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ సత్యనారాయణ రాజులు తెలిపారు. వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ స్వామి వారి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. శుక్రవారం ఉదయం నుంచి వేద పండితులు కండవల్లి రాజేశ్వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు పాటు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయ పరిసర ప్రాంతాలన్నీ విద్యుద్దీపాలతో, ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో స్వామివారు రోజు ఒక అలంకరణలో గ్రామోత్సవం జరుగుతుంది. బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు వచ్చే యాత్రికులకు ప్రసాద వితరణ అన్నదానం కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

రూ.10 వేల పింఛనుఅందజేస్తున్న సర్పంచ్ ఊర్మిళాదేవి

కిడ్నీ బాధితురాలికి పింఛను అందజేత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

విలసవిల్లిలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చింతలపూడి సుబ్బలక్ష్మికి డయాలసిస్ నిమిత్తం నెలకు రూ.10 వేలు చొప్పున పింఛను మంజూరు అయ్యింది. మంజూరైన కొత్త పింఛను రూ.10 వేలు ను పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సలాది ఊర్మిళదేవి బుధవారం సుబ్బలక్ష్మికి అందజేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కెవి.ప్రసాద్, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, పంచాయతీ కార్యదర్శి దాసరి కష్ణాజీ, వెల్ఫేర్ అసిస్టెంట్ శిరంగు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీకృష్ణ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మండపేట

వైసిపి నేత చోడే శ్రీకృష్ణ పుట్టినరోజు వేడుకలు అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం జరిగాయి. వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాజబాబు హాజరై కేక్ కట్ చేశారు. పేదలకు అన్నదానం చేసి దుప్పట్లు పంపిణీ చేశారు. శ్రీకృష్ణ తిరుమల వెళ్లడంతో అభిమానులు ఆయనకు ఫోన్ లో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా 'ఆంధ్రప్రదేశ్' అవతరణ దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. వివరాలు ఇవి..

అమలాపురం తెలుగువారి ఆత్మగౌరవాన్ని, ఔన్నత్యాన్ని చాటేవిధంగా మొట్టమొదటిసారిగా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరాములు నాంది పలికి ఆంధ్రప్రదేశ్ అవతరణకు కారణభూతుడయ్యాడని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినో త్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. తొలుత పెరేడ్ కమాండర్ దిలీప్ చైతన్య నేతత్వంలోని పోలీస్ కవాతు గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి, మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో జిల్లా జెసి ఎస్.నుపూర్ అజయ్, జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీధర్, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ , హిత కారిణి సమాజం ఛైర్‌పర్సన్ కాశీ బాల మునికు మా తదితరులు పాల్గొన్నారు. అమలాపురంలో స్థానిక బిసి వెల్ఫేర్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వై .సాంబమూర్తి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు **మండపేట** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి మండపేట పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి తదితరులు పాల్గొన్నారు. మండపేట టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ జోగేశ్వరరావు, ఏడిద గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపిపి నాగేశ్వరరావులు పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కొత్తపేట** ఎపి అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములుచిత్రపటానికి విద్యా బాల మందిర్ హైస్కూల్లోకరస్పాండెంట్ ఆర్.అనురాధ పూలమాల వేసి నివాళులు అర్పించారు **అమలాపురం రూరల్** అమలాపురం స్థానిక శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల్లో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్ నరసింహారావు, తది తరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు.

వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ తదితరులు

నేరాలు ఘోరాలు

కొబ్బరి చెట్టు కూలి రైతు మృతి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలం కేదారిలంకలోని ఉద్యాన తోటలో బీరకాయలు కోస్తుండగా రైతు యర్రంశెట్టి కృష్ణ (50)పై కొబ్బరిచెట్టు కూలి మృతిచెందాడు. అంగర ఎస్ఐ జి.చంటి తెలిపిన వివరాలు ఇవి.. ఎండిన కొబ్బరిచెట్టు కూలి యర్రంశెట్టి కృష్ణ ఛాతిపై పడిందని, దీంతో బంధువులు అతనిని కొత్తపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారన్నారు.అయితే అప్పటికే అతను మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

సారాతో మహిళను అరెస్టు చేసిన ఎస్ఇబి అధికారులు

సారా విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - గోపాలపురం

నాటు సారాను విక్రయిస్తున్న ఓ మహిళను ఎస్ఇబి అధికారులు అరెస్టు చేశారు. ఎస్ఇబి ఎస్ఐ పి.సుధీర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుడ్డిగూడెం గ్రామంలో నాటు సారాను విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో గెడ్డం వెంకాయమ్మ గృహాన్ని తనిఖీ చేయగా రెండు లీటర్ల నాటు సారా ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆమెపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది బి.వెంకన్న, మధ్యవర్తులు పాల్గొన్నారు.

భార్య ఆత్మహత్యకు కారణమైన భర్త కు రిమాండ్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

భార్య ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన భర్తకు కొత్తపేట కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. పోలీసులు వివరాలు ప్రకారం మండలంలోని ర్యాలీ గ్రామానికి చెందిన సుంకర నాగ వెంకటలక్ష్మి భర్త రమేష్ పెట్టే బాధలు భరించలేక గత నెల 30వ తేదీ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆమె ఆత్మహత్యకు కారణమైన భర్త మంతెన రమేష్ ను బుధవారం రావులపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రజిని కుమార్ అరెస్టు చేశారు. రమేష్‌ను కొత్తపేట జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని పేరవరం గ్రామానికి చెందిన మహిళ(37) అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం గత నెల 17వ తేదీన ఇంటి వద్ద నుంచి బయటకు వెళ్లిన భార్య సాయంత్రం అయినప్పటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువుల ఇంటి వద్ద పరిసర ప్రాంతాలు గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. ఆమె భర్త రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు.

గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో యువకుని గాయాలు

ప్రజాశక్తి-గండేపల్లి

మండల కేంద్రమైన గండేపల్లి జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక వివరాల మేరకు ధాన్యం లోడుతో లారీ రోడ్డుపైకి వస్తుండగా విశాఖపట్నం వైపు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్ళు మోటార్ సైకిల్ లిస్టు ఢీకొట్టాడు. దీంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు హైవే సిబ్బంది సంఘటన స్థలానికి వచ్చి క్షతగాత్రుడిని పోలీసులు రోడ్డు సేఫ్టీ వాహనంపై డ్రైవర్ స్వామి చొరవ చూపి ఆసుపత్రికి తరలించారు. అతని వద్ద ఏ విధమైన సమాచారం లేకపోవడంతో వివరాలు తెలియవలసి ఉందని పోలీసులు తెలిపారు

విజేతలైన విద్యార్థులు

మార్షల్ ఆర్ట్స్ ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి

ప్రజాశక్తి -కొత్తపేట

మార్షల్ ఆర్ట్స్ మనిషికి ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. కాకినాడ లో ఆంధ్రప్రదేశ్ టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా భాష్యం స్కూల్ విద్యార్థులు పతకాలు సాధించారు. వీరిని బుధవారం శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ బి.లోకేశ్వరరావు అభినందించారు.ఈ సందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి విద్య, క్రీడలు క్రమశిక్షణతో పాటు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని అన్నారు.

అవినీతి నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-గండేపల్లి

అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే కృషి చేయాలని పవర్ గ్రిడ్ సంస్థ డిజిఎం సత్య వర్ధన్ పిలుపునిచ్చారు. సూరంపాలెం పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో అవినీతి అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల విద్యార్థులకు 'అవినీతి వద్దు దేశానికి కట్టుబడి ఉండండి' అనే అంశంపై వకత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిడిపి చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడితే ఎలా ఫిర్యాదు చేయాలో అవగాహన కల్పించారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. అవినీతి రహిత సమాజంగా తీర్చిదిద్ది దేశ అభివద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌టివిఎస్.కుమార్, పవన్, ఎహెచ్‌వి.కుమార్, జె.కోటేశ్వరరావు, ఎస్ఎస్.మూర్తి పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యం

ప్రజాశక్తి-గండేపల్లి

పోరాటంతోనే కార్మికుల హక్కుల సాధన సాధ్యమని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం వెనుక ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మికుల సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడారు. నిర్మాణ కార్మికులకు రాష్ట్రం ప్రభుత్వం ఎంతో అన్యాయం చేసిందన్నారు. వారికి రావాల్సిన నిధులు పక్కదారి పట్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఇ.చంద్రావతి, ఎంపిటిసి మద్దిపట్ల రామకృష్ణ, వై.శ్రీనివాసరెడ్డి, మహేష్, ధర్మరాజు, పి.చిన్నారావు, అప్పారావు, కె.లక్ష్మణ్, జయరాజ్, ప్రసాద్, రాజేశ్వరి, లలిత, మురారి, సూర్యనారాయణ, శ్రీను ఉన్నారు.

పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

కొంగోడులో టిడిపి, జనసేన ప్రచారం

ప్రజాశక్తి -కరప

కొంగోడులో గ్రామంలో బుధవారం మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు, జనసేన పిఎసి సభ్యుడు పంతం నానాజీ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆట్ల గోవిందు, కోటగిరి మహేంద్ర బాబు, గండి వెంకటేశ్వరరావు, పులపకూర శుభ మహేష్, పంపన కన్నారావు, గుళ్ళపల్లి శ్రీనివాసరావు, ప్రకాష్ గౌడ్, బొజ్జ భవాని, జనసేన నాయకులు బండారు మురళి, నక్క గోవిందు, వీరబాబు వీరభద్రరావు, ముత్యాలరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాలల సైన్స్ కాంగ్రెస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడలో ఎంఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించే జిల్లా స్థాయి 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోస్టర్‌ను బుధవారం ఆర్‌జెడి 2023 నందు నిర్వహించడం జరుగుతుందని జి.నాగమణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రాజెక్టులు జిల్లా స్థాయి ప్రాజెక్టుల కాంపిటీషన్‌లో పాల్గొనాలని తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంచడానికి, పర్యావరణంపై స్పృహను పెంచడానికి బాలల సైన్స్ కాంగ్రెస్ సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డిఐ విపిజి.వాణి కుమారి, జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస వినీల్, జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, పివివి.సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

తుప్పలు పెరిగి బెర్మలు దిగిపోయిన సత్య శ్రీ రోడ్డు

ప్రమాదాలకు నిలయంగా సత్యశ్రీ రోడ్డు

ప్రజాశక్తి-మండపేట

మండపేట బైపాస్ రోడ్డు, మెయిన్ రోడ్డులను కలిపే సత్యశ్రీ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. సుమారు కిలోమీటర్ మేర ఉన్న ఈ రోడ్డులో కోళ్ల ఫారం సమీపంలోని మలుపులో రోడ్డుకి ఒకవైపు తుప్పలు పెరిగిపోవడం, బెర్మలు దిగిపోయిన నేపథ్యంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ద్విచక్ర వాహనాలు చెబుతున్నారు. ప్రధానంగా బైపాస్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలు సత్యశ్రీ రోడ్డు మీదుగా రాజారత్న జంక్షన్ కు చేరుకుని అక్కడ నుంచి ఇందిరా గాంధీ బైపాస్ రోడ్డు మీదుగా పట్టణంలోకి మారేడుబాక, కపిలేశ్వరపురం మండలంలోని పలు గ్రామాలకు వెళుతుంటాయి. అంతేకాకుండా బైపాస్ రోడ్డు జంక్షన్ అవతల ఉన్న రెండు సంగం కాలనీల ప్రజలు పట్టణంలోకి చేరుకునేందుకు సత్య శ్రీ రోడ్డు ప్రధాన రహదారి కావడంతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వాహనాలు ఎదురెదురుగా వచ్చే సమయంలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతుందని పలువురు వాహనదారులు అంటున్నారు. అనేకమంది ద్విచక్ర వాహనదారులు రోడ్డుకు ఒకవైపు పెరిగిన తుప్పలతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం బెరములు దిగిపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు చెబుతున్నారు.

కొద్ది రోజుల క్రితం ఈ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు మతి చెందిన సంఘటన విదితమే. అంతేకాకుండా రాజరత్న జంక్షన్లో ఆక్రమణలతో జంక్షన్ ఇరుకుగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చంటి మృతి పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

వైసిపి సీనియర్ నాయకుడు బళ్ల చంటి మృతి పార్టీకి తీరని లోటని మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. కిత్తన చెరువుకు చెందిన చంటి ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. ఆ కుటుంబాన్ని బుధవారం మంత్రి విశ్వరూప్ పరామర్శించారు.చంటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, చంటి భార్య గంగాభవాని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీను, నాయకులు సరెళ్ళ రామకష్ణ, మోటూరి సత్యం కాపు, పుత్రేవు చందు,పొలమూరి ప్రవీణ్, పినిపే జయరాజు, ఊటాల రామాంజనేయులు,పెయ్యల రమణ తదితరులు ఉన్నారు.

చంటి చిత్రపటం వద్దనివాళులర్పిస్తున్న దృశ్యం

అభివృద్ధికి మారు పేరు టిడిపి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అభివద్ధికి మారుపేరు టిడిపి అని, అభివద్ధి జరగాలంటే చంద్రబాబు సిఎం కావాలని మాజీ ఎంఎల్ఎ, అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు విమర్శించారు. ఎన్.కొత్తపల్లిలో బుధవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ఆనందరావు ప్రారంభించారు.ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టనున్న పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆరిగెల నానాజీ, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నాయకులు ఈదరపల్లి శ్రీను రాజు, కుచర్లపాటి పెద్దిరాజు, లంకే భీమరాజు, మల్లాడి వెంకటరమణ, కొంకి రాజారావు, రవణం మధు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభకు తరలి రావాలని పిలుపు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎబిసిడి వర్గీకరణ ధ్యేయంగా నవంబర్ 11న హైదరాబాదులో తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభకు గ్రామాల నుంచి లక్షలాదిగా మాదిగలు తరలిరావాలని ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. నంగవరంలో బుధవారం ఎమ్ఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు సత్తాల దుర్గారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు పలివెల రాంబాబు, లంక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణ మూర్తికి సన్మానం

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా, చేతి వృత్తుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల 'వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా' రాష్ట్ర అధ్యక్షులు పదవి స్వీకరించిన దేవాదుల సూర్యనారాయణ మూర్తిని సంఘ సభ్యులు బుధవారం సత్కరించారు. సభ్యులు మాట్లాడుతూ సూర్యనారాయణ మూర్తి ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలన్నారు. అనంతరం సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల, చేతి వృత్తిదారుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సంఘ ప్రధాన కార్యదర్శి గున్నేపల్లి భీమశంకర్, మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ కరీముల్లా బాబా, దంగేటి రామకృష్ణ, పారెళ్ళ లక్ష్మణరావు, ఇసుక పట్ల బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

పాత కోరంగిలో భవిష్యత్తుకు గ్యారంటీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పాత కోరంగిలో బుధవార బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ 8 పరిధిలోని బూత్‌లో ఇంటి ఇంటికీ వెళ్లి 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాట్ల సుబ్బరాజు, టేకుమూడి లక్ష్మణరావు, వెంటపల్లి చంద్రమౌళి, ధూళిపూడి వెంకటరమణ, పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, ఉంగరాల వెంకటేశ్వరరావు, జవ్వాది సత్యవేణి, వెంటపల్లి ఉమామహేశ్వరి, కోడూరి ఆదినారాయణ, పిల్లి సత్తిబాబు పాల్గొన్నారు.

ఫాగింగ్ చేస్తున్న సిబ్బంది

దోమల నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో ఇటీవల కాలంలో దోమలు విపరీతంగా పెరిగిపోయినందున వాటి నిర్మూలనకు చర్యలు ప్రారంభించామని మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఈ చర్యలు చేపట్టామన్నారు. దోమల నిర్మూలనకు సంబంధించిన మందులతో పాగింగ్ మిషన్ ద్వారా దోమల నిర్మూలన చేపట్టామన్నారు. మున్సిపల్ పారిశుధ్య విభాగం సిబ్బంది ప్రతిరోజు రెండు వార్డుల పరిధిలో ఫాగింగ్ మిషన్ ద్వారా అన్ని వీధులు తిరుగుతూ దోమల నిర్మూలన నిర్వహిస్తారన్నారు. ఈ విషయంలో పట్టణ ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలన్నారు.

ప్రగతి పథంలో జెఎన్‌టియుకె : విసి

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్‌టియుకె ప్రగతి పథంలో పయనిస్తోందని విసి జివిఆర్.ప్రసాదరాజు అన్నారు. ఆయన బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో బుధవారం యూనివర్శిటీ ఉన్నతాధికారులు, టీచింగ్, నాన్ టీచింగ్, ఔర్సోర్సింగ్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విసి కాన్ఫరెన్స్ హాల్లో కేక్ కట్ చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. యూనివర్శిటీలో రానున్న సంవత్సర కాలంలో చేయనున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. రిజిస్ట్రార్ ఎల్.సుమలత అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రెక్టార్ కెవి.రమణ, ఒఎస్ డి.కోటేశ్వరరావు, డైరెక్టర్లు, అకడమిక్ అడ్వయిజర్లు, స్పెషల్ ఆఫీసర్లు, యుసిఇకె, యుసిఇఎన్ ప్రిన్సిపల్స్, పాల్గొన్నారు.

సచివాలయాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి-మండపేట

జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు సచివాల యాల ద్వారానే జరగాలని దళారీ వ్యవస్థకు చోటు లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ అన్నారు. బుధవారం రాయవరం మండలంలోని సోమేశ్వరం గ్రామ రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేయబడిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నేరుగా రైతులు నుంచి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి వారి ఖాతాలకే నగదును జమ చేస్తోందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించ డమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయి వసతులతో ఉన్నది లేనిది ఆమె సందర్భంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు వివ రాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి అన్ని వసతులతో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాల న్నారు. టెక్నికల్ అసిస్టెంట్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మండలంలో ఉండి అందరికీ కూడా ఒకసారి ధాన్యం కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లా వ్యాప్తంగా 3.80 లక్షల మెట్రిక్. టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నదని ధాన్యం సేకరణ కోసం అవసరాల మేరకు గోనె సంచులు రైస్ మిల్లుల ద్వారా సమకూర్చాలని ఆదేశించారు. తూకంలో తేడా రాకుండా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు విషయంలో సచివాల యాలకు అవసరమైన సామగ్రిని అందించామన్నారు. సిబ్బందికి ధాన్యం తేమ శాతం ఎలా సేకరించాలి తూకంలో వ్యత్యాసాలు తేడాలు రాకుండా అన్ని పారామీటర్లతో శిక్షణలో స్పష్టంగా అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి కొప్పిశెట్టి ప్రభాకర్, తహాశీల్దార్ ప్రకాష్ బాబు, ఎంపిడిఒ నరేంద్ర కుమార్ రెడ్డి గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా కోర్టు వారి దివ్య సముఖమునకు, అమలాపురం

A.S. No. 30/2018

Between:

అల్లూరు రామభద్రరాజు -పిటీషనర్/అప్పీలెంట్

AND

అల్లూరు సుబ్బరాజు and Others -రెస్పాండెంట్స్/రెస్పాండెంట్స్

పేపరు ప్రకటన

R-16: అల్లూరు నారాయణమ్మ, W/o. late రఘునాధరాజు, Hindu, House Wife, age 70 years, D.No. 10-184, పళ్ళ వెంకటరావు వీధి, అమలాపురం.

R-17: అల్లూరు సూర్యనారాయణరాజు @ సురేష్, W/o. late రఘునాధరాజు, Hindu, Inam, age 50 years, D.No. 10-184, పళ్ళ వెంకటరావు వీధి, అమలాపురం.

R-18: అల్లూరు వెంకట సత్యనారాయణరాజు @ సతీష్, S/o. late రఘునాధరాజు, Hindu, Inam, age 48 years, D.No. 10-184, పళ్ళ వెంకటరావు వీధి, అమలాపురం.

పై నంబరు అప్పీలులో A.S. 30/2018 లో R16, R17, R18 రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్ని పర్యాములు అప్పీలు నోటీసులు పంపినను మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం పేపరు ప్రకటన ద్వారా R16, R17, R18 రెస్పాండెంట్స్ అయిన మీకు తెలియపరుచున్నాము. వాయిదా **08-11-2023వ తేదీన మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియపరచుకోవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా: 08-11-2023

సమయం: 10.30 ని॥లు

Sri **K.MALLAPA RAJU**
Sri **K.S.SRIRAM**
Advocates, Amalapuram

యానాం వార్తలు

ఘనంగా పుదుచ్చేరి విమోచన దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలో బుధవారం పుదుచ్చేరి విమోచన దినోత్సవం (లిబరేషన్ డే) ఘనంగా నిర్వహించారు.జీఎంసీ బాలయోగి క్రీడా ప్రాంగణంలో ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి అధ్యక్షతన జరిగిన వేడుకలకు పుదుచ్చేరి ప్రజా పనుల శాఖ మంత్రి కె.లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా,ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శాంతి కపోతాలను,మువ్వన్నెల బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు.అనంతరం పుదుచ్చేరి పోలీసు,ఐఆర్ బి,హోంగార్డ్,విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.సాంస్కతిక ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఎస్పి రఘునాయగం పాల్గొన్నారు.

పాన్ షాప్ యజమానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - యానాం

యానంలోని పాన్ షాప్ యజమానికి యానం వర్తక సంఘం, లిక్కర్ అసోసియేషన్ 54,000 ఆర్థిక సాయం అందించారు. నవంబర్ 18వ తేదీన పాత బస్టాండ్ లోని పాన్ షాప్ యజమాని కాకి నాగేశ్వరరావు ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇల్లు,ఇంట్లో ఉన్న వస్తువులు కాలి బూడిద అయ్యాయి. తోటి వ్యాపారస్తుని ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో వెంటనే స్పందించిన యానం వర్తక సంఘం ప్రెసిడెంట్ మాజేటి సత్యభాస్కర్, నల్లా వెంకన్న ఆర్థిక సహాయాన్ని కాకి నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాపగంటి గోపాలకష్ణ, గాజుల బాబి, అద్దేపల్లి కష్ణ, కాపగంటి జయ బాబు, తాజుద్దీన్ ,బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

త్వరలో మత్స్యకారుల ఖాతాలో నగదు జమ

ప్రజాశక్తి - యానాం

యానాంలోని మత్స్యకారులకు త్వరలోనే వేట నిషేధ నష్టపరిహారం ఖాతాలో డబ్బులు జమవుతాయని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. పుదుచ్చేరి విమోచన దినోత్సవం సందర్భంగా యానం విచ్చేసిన ప్రజా పనుల శాఖ మంత్రి లక్ష్మీనారాయణ దగ్గరకు యానంలోని మత్స్యకార గ్రామాల పెద్దలను స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తీసుకుని వెళ్లారు. మత్స్యకారులకు ఓ ఎన్ జి సి నష్టపరిహారం త్వరగా రాక మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే గొల్లపల్లి సమస్యను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈనెల ఆఖరుకు గాని డిసెంబర్ మొదటి వారంలో గాని నష్టపరిహార డబ్బులు ఖాతాలో జమవుతాయని తెలిపారు.

పత్రికా ప్రకటన

నా క్లయింటు డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, కందికుప్ప పంచాయతి, కందికుప్ప గ్రామ కాపురస్తులు నేల చిరంజీవి గారి కుమార్డు శ్రీ నేల కిశోర్‌కుమార్ గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియచేయునది ఏమనగా,

నా క్లయింట్ తండ్రి గారైన నేల చిరంజీవి గారు 1991వ సం॥రంలో (ఉమ్మడి) తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ తాలూకా కాకినాడ సబ్ రిజిస్ట్రీలో చేరిన సూర్యపేట గ్రామం తాలూకు నివేశన స్థలము పట్టా నెంబరు 424, రి.స. నెం. 256/2 లో ప్లాట్ నెం.8కు గల చ॥గ॥ 397.22 లేక 332.12 చ॥మీ॥ స్థలము కాకినాడకు చెందిన (లేటు) ముమ్మిడి వీర రాఘవులు గారి కుమారులు వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి మరి కొందరి ద్వారా క్రయము పొందియున్నారు. సదరు దస్తావేజు నెం. 4892 ఒరిజినల్ దస్తావేజులు ది. 25-10-2023 తేదీన నా క్లయింట్ కందికుప్ప నుండి కాట్రేనికోన గ్రామం వెళ్లుచుండగా సదరు దస్తావేజులు దారిలో జారిపోయి కనిపించకుండా పోయినందున ఎంత వెతికినా దొరకనందున, యావన్మందికి తెలియచేయునది ఏమనగా, సదరు పైన ఉదహరించిన ఆస్తిపై నా క్లయింట్ జరపబోవు క్రయ విక్రయములకు ఎవరికయిన ఎటువంటి అభ్యంతరములు ఉన్నా ఈ ప్రకటన తేదీ నుండి ఒక వారం రోజులలోపు నాకు తమ అభ్యంతరములు తెలియచేయవలెను. లేనియెడల ఎవరికి ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి సదరు ఆస్తిపై తదుపరి వ్యవహారములు జరిపించబడును.

బీర వెంకట ప్రసాద్‌బాబు, అడ్వకేట్
కాట్రేనికోన, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9849422303

IN THE COURT OF THE 1st ADDITIONAL SENIOR CIVIL JUDGE :: KAKINADA

I.P.No. 38/2023

Between:

Rella Nagamani, W/o Ramana, Aged 49 years, Calling Nil, Near Saradamma Temple, Meharnagar, G.P.T. Road,, Kakinada, Kakinada District. ***...Petitioner***

AND

Bhagavathula Gopala Krishna Murthy and 21 Others ***....Respondents***

RESPONDENTS:

1) Bhagavathula Gopala Krishna Murthy, S/o. Sreerammurthy, Aged 70 Years, Retired Employee, D.No.2-54-6, Ramayya Kunju, 100 Buildings, Kakinada, Kakinada District.
2) Gidiyala Ramakrishna, S/o. Apparao, Aged 50 Years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
3) Gidiyala Suribabu, S/o. Apparao, Aged 55 Years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
4) Sunkara Devi, W/o. Satyanarayana, Aged 38 Years, House Wife, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
5) Sunkara Ravi, S/o. Butchiraju, Aged 39 Years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
6) Sunkara Raja, S/o. Venkataramana, Aged 32 Years, Cultivation, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
7) Sunkara Rambabu, S/o. Ramulu, Aged 55 Years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
8) Thota Subbarao, S/o. Venkatarao, Aged 50 Years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
9) Thota Subbarao, S/o. Abbulu, Aged 34 Years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
10) Yarra Satyanarayana, S/o. Bhadra Rao, Aged 58 Years, Tailoring, Sai Centre, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
11) Munasa Durga Prasad, S/o. Arjunudu, Aged 35 Years, Cultivation, Somarajupeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
12) Sappati Delhi Maheswari, W/o. Suribabu, Aged 50 Years, House Wife, Near Ganga Ganapathi Temple, Kothapeta, Peddapuram, Kakinada District.
13) Asapu Hemalatha, W/o. Siva, Aged 35 Years, Business, Asapu Cloth Showroom, Sivalayam Street, Peddapuram, Kakinada District.
14) Mavuri Nagadevi, W/o. Mahesh, Aged 34 Years, Tailoring, Mahesh Tailors, Near Anjaneyaswamy Temple, Main Road, Peddapuram, Kakinada District.
15) Kotla Satyapriya, W/o. Ashokkumar, Aged 30 Years, House Wife, Pennada Agraharam, Palalkoderu Mandalam, West Godavari District.
16) Samanthula Bhulakshmi, W/o. Not known, Aged 36 Years, House Wife, Near Gangammathalli Temple, Jaggampeta, Kakinada District.
17) Goli Durga, W/o. Ratna Raju, Aged 32 Years, House Wife, Near Gangammathalli Temple, Jaggampeta, Kakinada District.
18) Kattirisetti Mani, W/o. Suribabu, Aged 42 Years, House Wife, Chaitanyanagar, Quarrypeta, Yeleswaram, Yeleswaram Mandalam, Kakinada District.
19) Motepalli Ramu, W/o. Sathibabu, Aged 38 Years, House Wife, Near Z.P.High School, Lingamparthi, Yeleswaram Mandalam, Kakinada District.
20) Vasamsetti Ramakrishna, S/o. Pothuraju, Aged 72 Years, Retired Employee, D.No.65-16-22, Gowrisankar Street, Dwarakanagar, Kakinada, Kakinada District.
21) Alugolu Durga Jagadeeswari, W/o. Not known, Aged 53 Years, House Wife, C/o. Gidiyala Bhavani, Private Employment, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandalam, Kakinada District.
22) Chodavarapu Anilkumar, S/o. Srinivasarao @ Srinivas, Aged 32 Years, Private Employment, Besides Dr. Seshagiri Rao Nuero Hospital, 3 Lights Junction, Ramaraopeta, Kakinada, Kakinada District.

పై నెంబరు పిటిషన్లో పిటిషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టువారి ఎదుట పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటిషన్లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట **ది.15-11-2023 తేదీన ఉదయం 10:30 ని॥లకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.**

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

డి.సుబ్రహ్మణ్యం, వి.వి.వి.ఎస్.ఎల్.కిరణ్, ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, ప్లాట్ నెం.బి4, దేవి నివాస్, భానుగూడి సెంటర్,
కాకినాడ. సెల్: 98497 15132